2. శ్రవణేంద్రియము నీదు – శక్తి తగ్గుచు వచ్చె – వివిధవార్తలు దవిలి – విను చుంటి వెంతో = చెవుడు నీకిపు డనుసరించెను – చేవ తణిగెను జరిగి పొమ్మికఁక– సవినయంబుగ యేసు క్రీస్తుని – శబ్ద మాలించెదను సుఖ మది ॥సకలేంద్రియములారా॥

3. కనులారా మీ వెల్గు – క్రమముగ [1]క్షీణించె– మును జూచు చూడ్కిలో – ముసు కయ్యె నిఁకను = ఘనముగల దేవుని కుమారుఁడు – తన కృపాసన మిపుడు జూపను – మనసులోపలి కన్ను విప్పెడి – దినము లివె చనుదెంచెఁ జూడుఁడు ॥సకలేంద్రియములారా॥

4. రసనేంద్రియము నీ [2]నీ –రసకాల మిదె వచ్చె – విసుకని మాటలనువెదజల్లి నావు = పసఁ దరిగి ముది వైతి విపు డో – రసనమా యిఁకఁ దీరె నీ పని – [3]వెసను నే నిపు దేసుకరుణా – రసముఁ గ్రోలుచుఁ బ్రొద్దుఁ బుచ్చెద ॥సకలేంద్రియములారా॥

5. తను వాద్యంతము మూయఁ – దగిన త్వగింద్రియమా – నిను సోకునట్టి వ – న్నియు గ్రహించితివి = మునుపుగల నీ జిగిబిగియు నణం – గెను గదా వ్రేలాడెఁ దిత్తులు – చనుము నీ వెందైన నేనే – సుని స్వరూపముఁ దాల్ప బోయెద ॥సకలేంద్రియములారా॥

6. ఘ్రాణేంద్రియమ నీవు – కడు వాసనలఁ దగిలి – ప్రాణానిలము చేతఁ – బ్రబలితి విఁకను = నాణెమైనవి విడును దుర్గం ధముల బాల్పడఁ బోదు విఁక నా – [6]త్రాణపతి యగు క్రీస్తుచేతను – బ్రాణ మర్పింతును సుఖింతును ॥సకలేంద్రియుములారా॥

7. కడు దవ్వు పయనంబు – నడిచి వచ్చితి నింక – నిదుపు లే దా త్రోవ – నికటమై వచ్చెన్ – నడుమ నడుమ నడ్డుపడియెడ – నిడుమ లన్నియు గడిచిపోయెను – జడుతు నా మృతి నదికి నా నా – వికుఁడు వచ్చెను నన్నుఁ గావను ॥సకలేంద్రియములారా॥

8. వెనుకఁ దీరిన మార్గ – మున కంటె ముందుండి – కనుపించు నా త్రోవ – కఠినమై యుండు = ఘన తరంగ ధ్వనుతో భీ – కర మరణ నది పాఱు చున్నది – క్షణము మాత్రమె దాని పని యా – వెనుక నావలి యొడ్డు జేరెద ॥సకలేంద్రియములారా॥

[1]తగ్గెను. [2]క్షీణదశ. [3]శీఘ్రముగా. [4]రక్షణాధికారి. [5]దూరము. [6]ఆపదలు.



9. ఈ సంపారంబునం – దేమి సౌఖ్యము గలదు – ఆశ మాత్రమె గాని – యది చిరము గాదు = యేసు క్రీస్తుఁడు తండ్రి దేవుఁడు – భాసురం బగు నిర్మలాత్మయు – దాసులకు దమ దివ్య మగు కృప – జేసి నిత్య నివాస మిత్తురు॥సకలేంద్రియములారా॥

– పురుషోత్తము చౌదరి

## 486 భక్తుని జీవితప్రయాణము

రా –యదుకులకాంభోజి తా–ఆది

పైనమై యున్నా నయ్యా నీ – [1]పాదాంబుజముల సన్నిధికిఁ ప్రభు యేసు నాతో నుండవే నీవు = దీనుఁడ భవ [2]దా – ధీనుఁడ ననుఁ గృప – తో నడిపించు మె – దుట నదె సింహ – [3]ధ్వానముతో మృతి వచ్చు చున్నది – దాని [4]భయోత్పా – తము దొలఁగింపవె ॥పైనమై॥

1. [5]సరణిలో నేఁబోవునపుడు – శ్రమ లెన్నెన్నో చనుదెంచి నా – పరుగు కడ్డముగా నిలుచునేమో = మరణపు ముళ్లను – విరుచుటకును ద – ద్దురవస్థలు వెసఁ – దొలఁగించుటకును – గరుణానిధి నా – సరస నుండుమీ–[6]శరణాగతునకు – మరి దిక్కెవ్వరు ॥పైనమై॥

2. దేవా నీ [7]దక్షిణ హస్తముతో – దీనులను బట్టెద వెరవకుఁ దను – నీ వాగ్దాత్తమున కిది సమయంబు = ఆ వచనము నా – జీవాధారము – దైవము తల్లియుఁ దండ్రియు దాతవు – నీవే సర్వము – నిను నమ్మితి నా– త్రోవ ప్రయాణము – తుదముట్టించుము ॥పైనమై॥

3. పొందుగా నీ భక్తియందు – దెంద మానందించు నపుడు – సందియము లెన్నెన్నో చనుదెంచి = తొందర [8]నిడు – నా – త్రోవను [9]తద్గా –ఢాంధత మిశ్రమ – లణఁగించుటకై – సుందరమగు [10]రవి – చందంబున – నా ముందట నడువవె – ముదమునఁ బ్రభువా ॥పైనమై॥

[1]పద్మములవంటి పాదముల యొక్క. [2]నీకు లోబడినవాడను. [3]సింహగర్జనము. [4]భయమువలన కలుగు ఉపద్రవములు. [5]త్రోవ. [6]శరణుజొచ్చినవానికి. [7]కుడిచేయి [8]కలిగించుము. [9]ఆ గొప్ప కటిక చీకటియందుండు. [10]సూర్యుని.